రాగం: పంతువరాళి

తాళం: ఆది

ఇన్నియుముగిసెను ఇటునీలోననే
పన్నిపరుల చెప్పగ చోటేది

1. కుందని నీ రోమకూపంబులలో
గొందుల బ్రహ్మాండ కోట్లట
ఎందరు బ్రహ్మలో యెంతప్రపంచమో
ఇందు పరులమని యెంచగ నేది

2. జీవకోటి నీ చిన్ని మాయలో
ప్రోవులగుచు నటు పొడమెనట
శ్రీవేంకటేశ్వర చెప్పగనీవెంతో
ఆవలపరులకు ఆధిక్యమేది